క్లుప్తంగా

'గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది'



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శంకర్

ఆదిలాబాద్: రెండేళ్లుగా పంచాయతీ పాలకవర్గాలు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాత్నాల మండలానికి చెందిన పలువురు బీజేపీలో చేరగా వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల నిర్వహణ లేక నిధులు రాక గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయన్నారు. పార్టీలో చేరిన వారిలో కిష్టు, దేవరావు, ప్రకాష్ కుంరం భీమ్రావు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు అస్తక్ సుభాష్, పోతారాజు రమేష్, సురేష్, సురేష్, రాము, రోహిదాస్, తారు, దినేష్ పాల్గొన్నారు.

నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలి

గుడిహత్నూర్: గణేశ్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. హనుమాన్ నగర్‌లోని సార్వజనిక్ గణేశ్ మండలిలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌తో కలిసి పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రాజీవ్‌నగర్ కాలనీలోని సూర్య గణేష్ మండలిని సందర్శించి పూజలు చేశారు.

ఇచ్చోడ: వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ గణపతి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎస్పీ అఖిల్ మహజన్, ఉట్నూర్ డీఎస్పీ కాజల్‌సింగ్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్సై పురుషోత్తంను శాలువాతో సత్కరించారు.

మేడిగూడలో ఘనంగా నిమజ్జనం...
మండలంలోని మేడిగూడ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

'బండారా'లో పాల్గొన్న ఆడే గజేందర్



కార్యక్రమంలో పాల్గొన్న ఆడే గజేందర్

బోథ్: బోథ్ మండలంలోని రాంనగర్‌లో గురు సాహెబ్ బండారా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీష్, చందర్ సింగ్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఇట్టేడి రాజు రెడ్డి, శ్రీనివాస్, రవీందర్, లక్ష్మణ్, ఎండి సద్దాం, మౌలానా, సాయి, తదితరులు పాల్గొన్నారు.

గజేందర్‌ను కలిసిన నాయకులు

నేరడిగొండ: కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌ను ఆయన స్వగ్రామం బొందిడిలో మంగళవారం తేజాపూర్ బీసీ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంజరి మల్లేష్, చాకలి రమేష్, సంతోష్, చాకలి గంగయ్య, ఓయలు, అర్జున్ ఉన్నారు.

బోథ్: బోథ్ మాల సంఘం సభ్యులు ఆడే గజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం పట్టణ అధ్యక్షుడు బత్తుల ఉషన్న, మాజీ అధ్యక్షులు బక్కువారి రామయ్య, అర్ష భూమన్న, ఏరోల్లా రమేష్, బక్కువారి నారాయణ, అర్ష రవి, కరుణాకర్ నాయకులు, బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, సీనియర్ నాయకులు బొజ్జా సాయన్న పాల్గొన్నారు.

వాగుపై వంతెన నిర్మించాలి

బజార్‌హత్నూర్: మండల కేంద్రం నుంచి జవహర్‌నగర్, ముత్యంపేటకు వెళ్లే దారిలో గల వాగుపై వంతెన నిర్మించాలని మంగళవారం గ్రామస్తులు తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లేపూల నర్సయ్య, పాండు, గణేశ్, శంకర్, హన్మంతు, ఆనంద్, విఠల్, సల్మాన్, రాజు, నందుకుమార్, రమేశ్, కైలాస్, చిన్నయ్య, సునీల్, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌స్టేషన్ల తుది జాబితా విడుదల

బోథ్: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ఎల్.రమేశ్ పోలింగ్ కేంద్రాల తుది జాబితాను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అతుల్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు కష్టాలు ఇంకెన్నాళ్లు...

- గుట్టపై 2వేల ఎకరాల్లో పంటలు సాగు
- ఇబ్బంది పడుతున్న నాలుగు గ్రామాల రైతులు
- ఏటా శ్రమదానంతో రోడ్డు బాగుచేసుకుంటున్న వైనం



తలమడుగు సమీపంలో గుట్టపై ఉన్న పంటపొలాలకు వెళ్లే రహదారి

తలమడుగు: మండల కేంద్రానికి సమీపంలో గుట్టపై సకినాపూర్, డోర్లీ, చర్లపల్లి, తలమడుగు, గ్రామాల రైతులు దాదాపు 2వేల ఎకరాల్లో పత్తి, కంది, సోయాబీన్, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. పంట పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. పంట పొలాలకు ఎరువులు తీసుకెళ్లాలంటే రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా వర్షాకాలంలో రైతుల పరిస్థితి వర్ణనాతీతం. పంటలకు ఎరువులు వేయాలన్నా, మందులు పిచికారీ చేయాలన్నా గుట్ట కింది నుంచి డ్రమ్ముల్లో నీటిని నింపుకుని పైకి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. పండిన పంట ఇంటికి తీసుకెళ్లాలన్నా నానా ఇబ్బందులు పడాల్సి వస్తోందని రైతులు పేర్కొంటున్నారు. దారిలో పెద్దపెద్ద రాళ్లు ఉండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు బాగుచేయాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. దీంతో ఏటా రైతులంతా కలిసి శ్రమదానంతో రోడ్డు బాగుచేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని పేర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులకు విన్నవిస్తే రోడ్డు మంజూరు చేయిస్తామని చెప్తున్నా ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదని వా పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో రోడ్డుపనులు పూర్తి చేయాలని సకునాపూర్, చర్లపల్లి, డోర్లీ, తలమడుగు గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

శ్రమదానంతో బాగు చేసుకుంటున్నాం



గుట్టపై నాలుగు గ్రామాల రైతులంతా కలిసి రెండువేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నాం. పంటపొలాలకు వెళ్లేందుకు రోడ్డు బాగా లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. ఏటా శ్రమదానంతో రోడ్డు బాగు చేసుకుంటున్నాం. – గంగారెడ్డి, రైతు

కూలీలు సైతం రావడం లేదు



గుట్టపై పంటపొలంలో వ్యవసాయ పనులు చేయడానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో కూలీలు సైతం పనులకు రావడం లేదు. దీంతో కూలి ఎక్కువ చెల్లించి కూలీలను తీసుకుపోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సమస్య పరిష్కరించాలి.

– రాజన్న, రైతు, తలమడుగు

ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న ఆడే గజేందర్



నివాళులర్పిస్తున్న బెజ్జంకి అనిల్ కుమార్

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి చంద్రయ్య, ఇక్బాల్, దాసండ్ల ప్రభాకర్, దుట రాజేశ్వర్, కొడప శ్రీకాంత్, లాజర్, మహేందర్, దేవానందం, ఉమేష్, అన్సారీ, భాస్కర్, లింగన్న, తిరుపతి, పైకు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అరకిల్ల పరమేశ్వర్ రావ్, ఉట్నూర్ మండల అధ్యక్షుడు తిగుట్ల రాజకుమార్, సల్మాన్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత వైఎస్సార్
ఆదిలాబాద్‌రూరల్: ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మావలలోని ఆయన నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, నాయకులు గౌతం, అలీమ్, సమీ ఉల్లా ఖాన్, అఫ్సర్, మోర్తుజా, వసీం, రెండ్ల రాజన్న, దేవాజీ, రహీమ్, అజీజ్, సంటెన్న, ప్రశాంత్, అక్షయ్, దినేష్, ప్రేమ్, అఫ్సర్‌ఖాన్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం, నాయకులు ఎండీ జహీర్, మీర్జా యాకుబ్‌బేగ్, ఎండీ జునైద్, సోమోరే నాగోరావ్, ఫడ్ వరుణ్, కిషోర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: వైఎస్సార్ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మా మహేందర్, ఇచ్చోడ మాజీ ఎంపీటీసీ జాహిద్, నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బొజ్జా సాయన్న, ఆసిఫ్ ఖాన్, మురళి గౌడ్, రమేశ్, భీమరాజ్ గౌడ్, ఎండీ సద్దాం, మౌలానా, కేవల్, శ్రీనివాస్, రాజేశ్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జల్కే పాండురంగ్, నాయకులు ఇర్ల శివుడు, గవ్వల దేవేందర్, పోరెడ్డి నారాయణ, కిషన్, ప్రకాష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సమాధి వద్ద నివాళులు
కైలాస్‌నగర్: వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెజ్జంకి అనిల్ కుమార్ అన్నారు. వైఎస్సార్ 16వ వర్ధంతిని పురస్కరించుకుని కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ సమాధి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మాజీ ఎమ్మెల్యే వైఎస్ విజయమ్మతో కలిసి నివాళులర్పించారు.

'బీసీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం'



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

బోథ్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొదటిసారిగా బీసీలు రాజకీయంగా అభివృద్ధి చెందాలనే రాహుల్‌గాంధీ ఆశయం మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తీర్మానం చేయడం గొప్ప విషయమన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్, మేరుగు భోజన్న, షేక్ అబుద్, నారాయణ, యూసుఫ్, రాజు, శేఖర్, విట్టల్, రాజేశ్వర్, గంగారెడ్డి, భోజన్న, విద్యాసాగర్, రమేష్, నయీమ్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట '104' ఉద్యోగుల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న 104 ఉద్యోగులు

కైలాస్‌నగర్: ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ 104 సేవల ఒప్పంద ఉద్యోగులు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17 ఏళ్లుగా పనిచేస్తున్న తమను ప్రభుత్వం వివిధ పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, సీహెచ్‌సీ, రిమ్స్‌లో సర్దుబాటు చేసిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు వేతనాలు విడుదల చేయలేదన్నారు. కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వకుండా తమతో వెట్టి చాకిరి చేయించుకుంటోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో తమ పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.

సంక్షిప్త వార్తలు

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి
భీంపూర్: వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డా.నిఖి ల్ రాజ్ అన్నారు. మంగళవారం అందర్ బంద్, మందగూడ గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏ ర్పాటు చేశారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మండల విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

భోజ్జుగూడ(కొలాంగూడ)లో వైద్యశిబిరం
నార్నూర్: రెండు రోజుల క్రితం భీంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని భోజ్జుగూడ (కొలాంగూడ) గ్రామానికి చెందిన ఆత్రం సోంబాయి తీవ్ర అస్వస్థకు గురి కావడంతో తడకపై పడుకోబెట్టి ఆస్పత్రికి తరలించిన సంఘటన తెలిసిందే. మంగళవారం నార్నూర్ సీహెచ్‌సీ వైద్య సిబ్బంది దాదాపు రెండు కిలో మీటర్లు కాలినడకన గ్రామానికి వెళ్లి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్, వైద్య సిబ్బంది జవహార్, ఆడే దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎన్ఎం అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ
బోథ్: మండల కేంద్రానికి చెందిన మాజీ వీడీసీ చైర్మన్ గట్ల గంగాధర్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మేరుగు భోజన్న, గడ్డం సురేందర్, కుర్మే గంగారాం, పడిగల భోజన్న, దోర శేఖర్ పరామర్శించారు.

షూ పంపిణీ
జైనథ్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నారగట్ల రాములు, పాఠశాల చైర్మన్ గంగామణి, రిటైర్డ్ ఎంఈవో సంపత్ కుమార్, మాజీ సర్పంచ్ దేవన్న, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో భారీ వర్షం
ఇచ్చోడ: మండలంలో సోమవారం రాత్రి భా రీ వర్షం కురిసింది. సాయంత్రం 8 గంటల నుంచి మంగళవారం ఉదయం వరకు కురి సింది. 103.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఏకదాటిగా కురుస్తున్న వర్షాలకు మండలంలో పత్తి, సోయా పంటలు దెబ్బతిన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి
బేల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పండుగ పొచ్చన్న, కవిత, ప్రేమల, రత్న, గీత, వందన, శిరీష, అనుసయ, రమణ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరకు అమ్మితే చర్యలు
ఉట్నూర్‌రూరల్: ఎరువులను అధిక ధరలకు అమ్మితే తగు చర్యలు తీసుకుంటామని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఏవో రమేశ్, తదితరులు ఉన్నారు.

జీసీసీ పెట్రోల్ బంక్ తనిఖీ
నార్నూర్: మండల కేంద్రంలో జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకును జీసీసీ ఇన్‌చార్జి డివిజనల్ మేనేజర్ గుడిమల్ల సందీప్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పెట్రోల్ బంకు పనితీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంక్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

మహా వినాయకుని వద్ద మాజీమంత్రి జోగు రామన్న పూజలు
ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని కుమార్ పేట్ కాలనీలో కుమార్ జనతా గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 54 అడుగుల మహా వినాయకుని వద్ద మంగళవారం మాజీమంత్రి జోగు రామన్న పూజలు చేశారు. ఆయన వెంట నిర్వాహకులు తోట పరమేశ్వర్, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, తదితరులు ఉన్నారు.

ఆత్మహత్యల నివారణపై ర్యాలీ
జైనథ్: ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భా గంగా మండలంలోని లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆధ్వర్యంలో ఆత్మహత్య ల నివారణపై మంగళవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అశోక్, గ్రామాభివృద్ధి కమి టీ చైర్మన్ నారాయణ, మాజీ ఎంపీటీసీ మనో జ్, మాజీ ఉపసర్పంచ్ స్వామి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ అశోక్, ఉపాధ్యాయులు హనుమంతరావు, రహీం, రాజేశ్వర్, విలాస్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంపై విషప్రచారం మానాలి

- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు



సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీతో బీఆర్ఎస్ కార్యకర్త



బేల: ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బేల: రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరంపై విషప్రచారం మానాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాక్రే గంభీర్, ప్రమోద్‌రెడ్డి, సతీషపవార్, తేజ్‌రావు, తాక్రే మంగేష్, కోడే విపిన్, గేడం మనోజ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ శివారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ జహీర్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, అనిల్ అన్న యువసైన్యం అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ సాబ్లే నానక్ సింగ్, ప్రతాప్ సింగ్, గులాబ్ సింగ్, రవీందర్, గోపు అనిల్ యాదవ్, విశాల్, అడెల్లు, లక్ష్మణ్, బాబులాల్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్, సాబ్లే సంతోష్, రాజశేఖర్, సర్పంచ్ శ్రీను, విలాస్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: బోథ్, సొనాల మండల కేంద్రాల్లో నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, నాయకులు కృష్ణ, కొడాల మహేందర్, రజనీకాంత్‌రెడ్డి, రఘు, అశోక్, వినోద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భీంపూర్: జస్టిస్ ఘోష్ రిపోర్టు తప్పుల తడకగా ఉందని మాజీ జెడ్పీటీసీ కుమ్ర సుధాకర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

జైనథ్: మండల కేంద్రంలోని అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణేశ్ యాదవ్, నాయకులు వెంకట్‌రెడ్డి, గంగన్న, రాంరెడ్డి పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని సుంకిడిలో అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అభిరామ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మగ్గిడి ప్రకాశ్, సుదర్శన్ రెడ్డి, ఆశన్న యాదవ్, ప్రకాష్‌రెడ్డి, నిట్టడి గంగాధర్, రవికాంత్ యాదవ్, శ్రీనివాస్, పొచ్చన్న, నర్సింలు, రాంకిషన్, సతీష్ రెడ్డి, గజానంద్, ప్రమోద్, చందు, అజయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేస్రం హనుమంతరావు, ఫ్యాక్స్ చైర్మన్ సురేష్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఊర్వేత రూప్‌దేవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావు, పార్టీ మండల కార్యదర్శి సయ్యద్ కాసిం, నాయకులు రాథోడ్ సుభాష్, లోకండే చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సాత్నాల: భోరజ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఊశన్న, జైనథ్ ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్ సతీష్, మాజీ ఎంపీటీసీ మహేందర్, భోజన్న, అశోక్ రెడ్డి, రవి, సంతోష్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు కట్టి అపర భగీరథుడిగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ సీబీఐ విచారణకు వెళ్లడం సిగ్గు చేటని మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమల్‌గౌడ్ అన్నారు. స్థానిక బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, నాయకులు బొజ్జ నారాయణ, జాదవ్ రమేష్, భీంరావ్ నాయక్, జమీర్, మాధవ్ కేంద్రే, శ్రీనివాస్ గౌడ్, పవార్ రవినాయక్, రాము సింధే, సుశీల్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు షేక్ సుఫీయన్, మహ్మద్ అంజద్, మీర్జా జీలానిబేగ్, మడావి భీంరావ్, రాంనివాస్, కేంద్రే శ్యామ్, మీర్జా నవాబ్‌బేగ్, ధరిణి ధన్‌రాజ్, సుమిద్, బాల్‌సింగ్, శివాజీ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఐబీచౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు భరత్ చౌహాన్, మాజీ ఎంపీపీ జైవంత్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సిడాం సోనేరావు, ధరణి రాజేశ్, ముజీబ్, కాటం రమేశ్, కోళ్ల సత్తన్న, దూట మహేందర్, దవుల రమేశ్, సత్యం, శ్యామ్, భూమన్న, సాకత్, కేశవ్, జయచంద్ర, వెంకటేష్, టికం వసంత్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, నాయకులు గాడ్గే సుభాష్, శ్రీకాంత్‌రెడ్డి, లోక శిరీష్‌రెడ్డి, పాండురంగ్, నర్వడే రమేష్, సాబీర్, మహిముద్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: బీఆర్ఎస్ మండల కన్వీనర్ కానిండే రాజారాం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో చిల్కూరి భూమన్న, చిల్కూరి శరత్ కృష్ణ, కుర్మే లక్ష్మన్, గవ్వల సాయి చైతన్య, ప్రకాష్, నర్సు, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో బాలకేంద్రం చిన్నారుల ప్రతిభ



విజేతలుగా నిలిచిన చిన్నారులు

ఆదిలాబాద్: ఆన్‌లైన్ వేదికగా జరిగిన కరాటే విన్యాసాలు (కాటా) పోటీల్లో బాలకేంద్రం చిన్నారులు ప్రతిభ కనబరిచారు. ఆగస్టు 15న నిర్వహించిన ఆల్ ఇండియా సెకండ్ ఓపెన్ ఆన్ లైన్ కాటా ఛాంపియన్‌షిప్ పోటీల్లో కొంద్ర అలేఖ్య, దువాస హర్షిణి, సాయి కార్తిక ద్వితీయ స్థానాల్లో నిలిచారని కరాటే మాస్టర్ మిట్టు దత్తు, గ్రాండ్ మాస్టర్ రవి తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

- జూనియర్ సివిల్ జడ్జి పొన్నపల్లి మౌనిక



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మౌనిక

ఉట్నూర్‌రూరల్: బాలల హక్కుల పరిరక్షణ, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జూనియర్ సివిల్ జడ్జి పొన్నపల్లి మౌనిక అన్నారు. మంగళవారం ఉట్నూర్ కేబీ ప్రాంగణంలోని పీఎంఆర్సీ భవనంలో డివిజన్ పరిధిలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 2 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఏఎస్పీ కాజల్ సింగ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం దశలోనే లైంగిక వేధింపులు, శారీరక సంబంధాలు, గుడ్ టచ్–బ్యాడ్ టచ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు అధిక సమయం పాఠశాలలోనే ఉంటారని, ఈ నేపథ్యంలో వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు వచ్చినట్లయితే కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఉమ, ఏసీఎంవో జగన్, బాలల పరిరక్షణ అధికారి రమణ, శిక్షణ రిసోర్స్ పర్సన్ డాక్టర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో అధిక ఆదాయం

నార్నూర్: గిరిజన రైతులు కూరగాయల సాగు ద్వారా అధిక ఆదాయం పొందాలని ఐటీడీఏ హార్టికల్చర్ అధికారి గుడిమల్ల సందీప్ కుమార్ అన్నారు. మంగళవారం గాదిగూడ మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో రైతులకు వివిధ కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. అనంతరం ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 500 మంది ఆదిమ గిరిజన రైతులకు (కొలామ) ఐటీడీఏ ద్వారా సీసీడీపీ నిధులతో కూరగాయల మినీకిట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. గాదిగూడ మండలంలోని సెడ్వాయిలో మామిడి తోట, కూరగాయల సాగు, జంగుబాయి గూడలో కూరగాయల పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎఫ్ సీనియర్ ప్రోగ్రాం అధికారి సత్యనారాయణ, ప్రోగ్రాం అధికారులు షారుక్, దిలీప్ రాథోడ్, కవిత, సిబ్బంది శ్రీరామ్, సురేష్, అరుణ, అనసూయ, జగ్గారావు, రైతులు పాల్గొన్నారు.